తెలుగు వెలుగుల తీరంలో తుఫానులు రేగుతున్నాయ్

తెలుగుతల్లికి మల్లెపూలదండ వేసింది చెన్నపట్నమే!

- ఎన్నో తెలుగు సంఘాలు తెలుగు పెద్దలు చెన్నయ్‌లో సారస్వత సేవ చేస్తున్నారు -


అమరజీవి

ప్రకాశం పంతులు

భాషాప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రం మన ఆంధ్ర రాష్ట్రం. విశాలాంధ్రగా 1956 నవంబర్ ఒకటిన హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 57 సంవత్సరాలు గడిచి పోయాయి. జనాభాలోనేగాకుండా విస్తీర్ణంలోనూ (2.75 లక్షల చదరపు కిలో మీటర్లు) దేశంలో ఐదవస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యంలో దౌర్భాగ్యం చొరబడింది. శరవేగంగా మార్పులు చోటుచేసుకున్నాయి. సంస్కరణలు, పరిపాలనా, బ్యూరోక్రసీ విధానాల్లో మానవీయ కోణం లోపించ టం దుష్పరిమాణాలు చోటుచేసుకున్నాయి. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి 60 సంవత్సరాలకు చేరువలో ఉన్నాం. ఈ నాలుగైదు దశాబ్దాల కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతికి, సామాన్య జనం జీవనశైలిలోనూ ఏకత నశించింది.

ఆంధ్రరాష్ట్రం మూడు సంవత్సరాలనంతరం ఆంధ్రప్రదేశ్‌గా విస్తృతి చెంది ఏదో పెద్దగా అభివృద్ధిని సాధిస్తుందని 57 ఏండ్లుగా కలలు కనడంతో ప్రజల కళ్ళకు 'కండ్లకలక' రోగం తటస్థించింది. కళ్ళన్నీ ఎర్రబడడం కన్నెర్ర జాడ్యం ప్రబలింది. కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్టు భాషా సంస్కృతులు అభివృద్ధి చెందక పోగా, ప్రాంతీయ విభేదం పెరిగి, బూతుల పంచకం, ప్రజావంచకం భాష ప్రబలమైంది.

ఆంధ్ర రాష్ట్రం అవతరించిన తీరు...

పొట్టిశ్రీరాములు: ఆంధ్ర రాష్ట్రాన్ని ఆత్మత్యాగంతో సాధించిపెట్టిన ఘనుడు. ఆయన త్యాగం ఫలితంగా 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం అవతరించింది. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతంలో 11 జిల్లాలు ఈ రాష్ట్రంలో భాగమయ్యాయి. విస్తృతమైన తెలంగాణా ప్రాంతం హైదరాబాద్‌తో రాష్ట్రంలో అంతర్భాగంగా కలిసింది.


సంజీవరెడ్డి

ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతా లన్నింటిని కలుపుకుని 'విశాలాంధ్ర'గా ఏర్పడా లని తొలిసారిగా 1946లో కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. 1949 ప్రాంతంలో అయ్యా దేవర కాళేశ్వరరావు 'విశాలాంధ్ర మహాసభ' నెలకొల్పారు. అదే సంవత్సరం 'విశాలాంధ్ర' తమ లక్ష్యమని కమ్యూనిస్టులు విస్పష్టంగా ప్రక టించారు. మొదట నెహ్రూ 'విశాలాంధ్ర' ప్రతి పాదనను వ్యతిరేకించారు. 1953 డిసెం బరులో భాషా ప్రాతిపదికపై రాష్ట్ర పునర్విభజన సంఘం ఏర్పడింది. 1961 వరకు విశాలాంధ్ర ప్రతిపాదనను వాయిదా వేయా లని కోరింది. ఈ నేపథ్యంలోనే విశాలాంధ్ర సాధనకు తెలం గాణా, ఆంధ్ర ప్రాంతాల్లోని కొందరు పెద్దలు వివిధ అంశాలపై చర్చలు జరిపారు. వారంతా 1956 ఫిబ్రవరి 20న సంఘటిత ఒప్పందానికి వచ్చారు. అదే 'పెద్దమనుషుల ఒప్పందం'. ఈ ఒప్పందంలో తెలంగాణా కోసం ప్రత్యేక ప్రతిపాదనలు చేశారు. తెలంగాణా ప్రాంతీయ మండలిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కమ్యూ నిస్టులు, కాంగ్రెస్‌లోని అత్యధికులువిశాలాంధ్ర కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. తత్ఫలితంగా 1956 ఆగస్టులో ఈ ప్రతిపాదనను కేంద్రం ఆమో దించింది. 1956 ఆగస్టు 10 విశాలాంధ్రకు బదులు "ఆంధ్రప్రదేశ్'గా రాజ్యాంగపు చట్టపు 7వ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. 1956 నవంబరు 1న హైదరాబాద్ రాజ ధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. 1953 అక్టోబరు 1న ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు కాగా, 1956 నవంబరు ఒకటిన విశాలాంధ్ర ప్రాతిపదికన ఏర్పడిన 'ఆంధ్రప్రదేశ్'కు నీలం సంజీవరెడ్డి మొదటి ముఖ్యమంత్రి అయ్యారు.

ఆంధ్రప్రదేశ్ సువిశాల రాష్ట్రం అవతరిం చినా, అటు తెలంగాణా, ఇటు ఆంధ్ర ప్రాంతాలను మానసికంగా కలపటం కష్టతరమైన పని అయింది. ప్రాంతీయ అసమానతలను అవ కాశంగా తీసుకుని 1969లో భూస్వామ్య ప్రతీపశక్తులు తెలంగాణాలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని, 1972లో ఆంధ్రలో జై ఆంధ్ర పేరుతో ప్రత్యేక ఆంధ్రోద్యమాన్ని చేపట్టాయి. ఈ రెండు వేర్పాటు ఉద్యమాలను కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకించి, విశాలాంధ్ర సమైక్యతకై నిర్విరామ కృషి చేసింది. కాంగ్రెస్ వాదులలో సైతం కొందరు సమైక్యత కోసం పోరాడసాగారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఆంధ్రప్రదేశ్ సమైక్యతకు దృఢంగా నిలబడ్డది. ఈ అన్ని శక్తుల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ సమైక్యత నిలిచింది. కారుమేఘాలు అలా తొలగిపోయాయి.

తెలుగువారంతా ఒకటిగా ఉండాలని సమైక్య రాష్ట్రంగా ఏర్పరచిన పెద్దలు వారివారి పనితీరిందని పైలోకాలకు వెళ్ళిపోయారు. వారు సమైక్యత, సుహృద్భావం త్యాగశీలం గల గుణశీల నాయకులు. ఎందుకు భాషా రాష్ట్రం కావాలని కోరుకున్నారో, ఆ సైద్ధాంతాన్ని మరచిపోయారు. మొదట గుండెకాయలాంటి మద్రాసును కోల్పోయారు. బరంపురం, బళ్ళారి, హోసూరు ఎన్నో ముఖ్యప్రాంతాలను కోల్పోయారు. భాషా సంస్కృతులను కోల్పోయాం. దేశసమైక్యతను చీల్చడానికి కొత్త నాయకులు వచ్చారు. వీరి కారణంగా ఇంకెన్ని చీలికలు వస్తాయో! కాలమే చెప్పాలి. 23 జిలాఇల్లూ 23 రాష్ట్రాలుగా చేయాలనే భావన రావచ్చు. ●

ధర రూ. 1000/- మాత్రమే

ఇంద్రజాల తాయత్తు Indrajal Thayath

ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులున్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పుడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పుడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్థులు, విద్యార్థులు, అవివాహితుల ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. ఈ తాయత్తు ధరించిన వారిపై ఎవరూ చేతబడి చేయలేరు.

✍ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

భక్తితుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం

Since 1975

Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

*T&C Apply

Ph. : 044-24837505, 09840259871

Visit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra